ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

రంగారెడ్డి

5 జిల్లా వార్తలు

శుక్రవారం 2 మే 2025





ఉష్ణోగ్రత

గరిష్ఠం 36.4

కనిష్ఠం 25.6

షాద్‌నగర్‌లో వడగళ్ల వాన

షాద్‌నగర్ అర్బన్, మే 1 (ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో గురువారం రాత్రి 8 గంటల సమయంలో వడగళ్ల వర్షం కురిసింది. ఈదురుగాలులతో స్వల్పంగా వడగళ్లు పడ్డాయి. 25 నిమిషాలపాటు వర్షం కురువడం, ఈదురుగాలులు వీయడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది.



కొత్తూర్ పారిశ్రామికవాడ వద్ద ఐఎన్‌టీయూసీ జెండా ఆవిష్కరిస్తున్న రఘునాయక్

ఘనంగా మే డే

కొత్తూర్, మే 1 (ఆంధ్రజ్యోతి): కార్మిక దినోత్సవం మే డేను కొత్తూర్ పారిశ్రామికవాడలో కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు ఘనంగా జరుపుకున్నారు. పారిశ్రామికవాడ ముఖద్వారం వద్ద ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి రఘునాయక్ జెండాను ఆవిష్కరించగా, టీఎస్‌టీయూసీ జెండాను యాదగిరిచారి ఆవిష్కరించారు. పాత మున్సిపల్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఐవోసీఎల్ పరిశ్రమ వద్ద తెలంగాణ లారీ డ్రైవర్స్ సంఘం అధ్యక్షుడు బీసా సాయిబాబా సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వాలు మారుతున్నా.. కార్మికుల తలరాతలు మారడం లేదని పలు కార్మిక సంఘాల నాయకులు ఆరోపించారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ కొత్తూర్, నందిగామ మండలాల అధ్యక్షులు గొంగళ్ల హరినాథ్‌రెడ్డి, జంగ నర్సింహా, టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు గురుకుంట గణేష్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఎం.డీ షకీల్, తదితరులు పాల్గొన్నారు.

భూ భారతితో హక్కులు భద్రం

రెవెన్యూ రికార్డులన్నీ పక్కాగా నవీకరణ



"రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అమల్లోకి తెచ్చిన భూ భారతి చట్టం-2025 అన్ని రెవెన్యూ సమస్యలకు పరిష్కారం చూపుతుంది. భూ యజమానుల హక్కులకు మరింత రక్షణ కల్పిస్తుంది. ఈ చట్టం గురించి ప్రజలంతా తెలుసుకోవాలి. ఇప్పటికే భూ భారతిపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సుల్లో ప్రజల సందేహాలను నివృత్తి చేస్తున్నాం. త్వరలోనే భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తాం.." అని కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. భూ భారతి లక్ష్యం ఏమిటి? ప్రజలకు కొత్తగా ఒనగూరే ప్రయోజనాలు, ధరణితో పోలిస్తే మెరుగైనదేనా? భూ యజమానులకు కొత్తగా వచ్చే హక్కులు ఏమిటి? భూ వివాదాలు, ప్రభుత్వ భూముల రక్షణకు కొత్తగా తీసుకోనున్న చర్యలు ఏమిటి? తదితర అంశాలపై కలెక్టర్ నారాయణరెడ్డి 'ఆంధ్రజ్యోతి'తో ముచ్చటించారు. ఆయన మాటల్లోనే..

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

- తప్పుల సవరణ మరింత సులువు
- నెల రోజుల్లోనే వారసత్వ హక్కులు
- సాదాబైనామాల పరిష్కారం చకచకా
- మరింత పకడ్బందీగా రిజిస్ట్రేషన్లు
- అధికారుల నిర్ణయాలను సవాల్ చేయొచ్చు
- త్వరలో జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు
- 'ఆంధ్రజ్యోతి'తో కలెక్టర్ నారాయణరెడ్డి

త్వరలో రెవెన్యూ సదస్సులు

రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం జూన్ మొదటి వారం నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ప్రజల వద్దకే అధికారులు వెళ్లి రెవెన్యూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తారు. అన్ని సర్వేలు, కొలతలు, హద్దులు, మ్యాపుల వంటి సమగ్రమైన వివరాలతో భూధార్ తీసుకురానుంది. ఆ సమయంలో భూరికార్డులన్నీ సవరించే అవకాశం ఉంది. అలాగే ఈ చట్టం కింద పేదలు, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, మహిళలకు ఉచిత న్యాయ సహాయం అందిస్తారు.

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి): 'ఆర్వోఆర్ భూభారతి' చట్టంలో 25 సెక్షన్లు, 18 నిబంధనలున్నాయి. ఈ చట్టం భూయజమానులకు భూమిపై హక్కును పకడ్బందీగా కల్పిస్తుంది. ధరణితో పోలిస్తే ఇది ఎంతో ప్రయోజనకరం. ధరణిలో రికార్డుల సవరణకు ఎలాంటి అవకాశం లేదు. తప్పుల సవరణకు ప్రజలు సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సివచ్చేది. ఇప్పుడు ఆ పరిస్థితి ఉండదు. బాధితులు సెక్షన్ - 4 కింద దరఖాస్తు చేసుకుంటే రికార్డుల్లో తప్పులను సవరించుకునే అవకాశం ఉంది. హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణతోపాటు భూమిపై హక్కులున్న వారందరికీ రికార్డుల్లో వారి హక్కులు నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వెసులుబాటు ఇచ్చింది. రికార్డుల్లో తప్పుల సవరణకు ఈ చట్టం వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలి. తర్వాత రెండెంచల్లో వీటిని పరిశీలించి

మిగతా 8వ పేజీలో...

కులగణన త్వరగా చేపట్టాలి

- టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీశ్

మొయినాబాద్ రూరల్, మే1(ఆంధ్రజ్యోతి): దేశంలో జనగణన, కులగణనను త్వరగా చేపట్టి నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీశ్ గురువారం ప్రకటనలో డిమాండ్ చేశారు. కులగణనలో తెలంగాణ ప్రభుత్వం సాధించిన విజయం దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచిందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా జనగణన, కులగణన చేయాలని కేంద్రం నిర్ణయం తీసుకుందంటే అది కాంగ్రెస్ పార్టీ, అగ్రనేత రాహుల్‌గాంధీ, తెలంగాణ ప్రభుత్వం సాధించిన విజయమన్నారు. సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని పేర్కొన్నారు. పారదర్శకంగా కులగణన, జనగణనను చేపట్టాలన్నారు. జనాభా లెక్కల సేకరణకు ప్రస్తుత బడ్జెట్‌లో రూ.575 కోట్లే కేటాయించారని, ఈ ప్రక్రియ పూర్తి కావడానికి రూ.13 వేల కోట్లు అవసరమవుతాయని చెప్పారు. కుల ప్రాతిపదికన లెక్కల కోసం డిమాండ్ చేస్తే ప్రధాని మోదీ తమకు కులతత్వాన్ని ఆపాదిస్తున్నారన్నాని ఆరోపించారు.

తెలంగాణలో జీపీల పనితీరు భేష్

బిహార్ సర్పంచుల బృందం కితాబు

అభివృద్ధి పనుల పరిశీలన

6

సాగు(ఎకరాల్లో)

వానకాలం	
2022	3,94,670
2023	4,0,0677
2024	3,98,071

యాసంగి	
2022	1,38,241
2023	1,57,319
2024	1,26,845



ఉపాధి సాయమయ్యేనా?

వ్యవసాయ రంగంలో రోజురోజుకూ కూలీల కొరత వెంటాడుతోంది. రైతన్నపై పెట్టుబడి భారం తడిసి మోపెడవుతోంది. కూలీలు ఎక్కువగా ఉపాధి హామీ పనులకు వెళ్తుండడంతో వ్యవసాయ పనులకు కొరత ఏర్పడుతుంది. దీంతో రైతులు కూలీలు దొరక్క నానా ఇబ్బందులు పడుతున్నారు. కూలి రేట్లు పెరగడంతోపాటు, వ్యవసాయ పనులు సకాలంలో పూర్తికాక నష్టపోతున్నారు. వీటన్నింటికీ చెక్ పెట్టేందుకు వ్యవసాయ పనులకు ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానించాలన్న డిమాండ్ ఏళ్లుగా పెండింగ్‌లోనే ఉంది. అయినా కేంద్ర ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేయడం లేదు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేస్తే అటు కూలీలకు ఇటూ రైతులకు మేలు జరగనుంది.

సాగుకు అనుసంధానంపై ఆశలు

- కూలీల కొరతతో రైతులు సతమతం
- తడిసి మోపెడవుతున్న పెట్టుబడి
- వ్యవసాయాన్ని ఈజీఎస్‌తో కలపాలని డిమాండ్

రంగారెడ్డి అర్బన్/యాచారం, మే 1(ఆంధ్రజ్యోతి): వ్యవసాయంలో యంత్ర పరికరాలు ఎన్ని అందుబాటులోకి వచ్చినా చాలా పనులు కూలీల ద్వారానే చేయించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో వ్యవసాయానికి ఉపాధిహామీ పథకాన్ని పూర్తి స్థాయిలో అనుసంధానించాలని నీతి ఆయోగ్ 2016లోనే కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. ఏళ్లు గడిచినా ఇప్పటికీ అనుసంధానించకపోవడంతో రైతులు అగచాట్లు పడుతున్నారు. ఉపాధిహామీలో

మిగతా 8వ పేజీలో...

జిల్లాలో సాగుకు యోగ్యమైన భూములు : 5,00,000 ఎకరాలు

రైతులు 3,25,000

ఉపాధి హామీ కూలీలు 1.95 లక్షలు

రైతుల సమస్యలు పరిష్కరించాలి



ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలి. పొలం పనులకు అయ్యే ఖర్చులో 50 శాతం రైతు భరించేలా, 50 శాతం ఉపాధిహామీలో ప్రభుత్వం చెల్లించేలా చూడాలి. వ్యవసాయానికి అనుసంధానం చేస్తే కొంత ఖర్చు కలిసి వస్తుంది. పంట పెట్టుబడులు తగ్గడంతో రైతులకు అప్పుల బాధ ఉండదు. రైతుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం తెలుసుకోవాలి.

- కొంగళ్ల జోగిరెడ్డి, రైతు, నందివనపర్తి



మాట్లాడుతున్న వంశీచంద్‌రెడ్డి

కార్యకర్తలకు న్యాయం చేస్తాం

సమస్యలను హైకమాండ్ దృష్టికి తీసుకెళ్తా..

సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్ రెడ్డి

గందరగోళం మధ్య కొనసాగిన కాంగ్రెస్ జిల్లా సమావేశం

శంషాబాద్, మే 1 (ఆంధ్రజ్యోతి): పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు తగిన న్యాయం చేస్తామని సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ జిల్లా స్థాయి విస్తృత స్థాయి సమావేశాన్ని శంషాబాద్‌లోని కేఎల్‌సీసీ కన్వెన్షన్‌లో గురువారం నిర్వహించారు. పార్టీలో కష్టపడి పనిచేస్తున్నా.. తగిన గుర్తింపు లేదని, బీఆర్ఎస్ నుంచి వచ్చిన వారికే పదవులు కట్టబెడుతన్నారని పలువురు కార్యకర్తలు ఆవేదన వెల్లబోసుకున్నారు. స్పందించిన వంశీచంద్‌రెడ్డి హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. రంగారెడ్డి జిల్లాకు మంత్రివర్గంలో స్థానం, కార్యకర్తలకు జరుగుతున్న అన్యాయంపై ఢిల్లీలో జరుగబోయే సీబ్ల్యూసీ సమావేశంలో తెలియజేస్తానన్నారు. సీడబ్ల్యూసీ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు వెళ్తున్నట్లు చెప్పారు. తెలంగాణలో కుల గణన

మిగతా 8వ పేజీలో...

ఫ్లెక్సీపై ఫొటో రగడ

మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఫొటో స్టేజ్ ఫ్లెక్సీలో ఎందుకు పెట్టలేదని కార్యకర్తలు ఆందోళనకు దిగారు. దీంతో అబ్జర్వర్ కార్యక్రమ ఇన్‌చార్జి, రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి జోక్యం చేసుకుని ఆందోళన విరమించాలని, లేనిపక్షంలో మరోసారి మీటింగ్‌కు రాకుండా చేస్తానని మండి పడటంతో ఒక్కసారిగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గట్టిగా అరిచారు. దీంతో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు ఎన్నో ఇబ్బందులు పడ్డామని.. బీఆర్ఎస్ నుంచి వచ్చిన వారికే గుర్తింపు ఇస్తున్నారని, అలా చేస్తే పార్టీకి రాబోవు రోజుల్లో పుట్టగతులు ఉండవని పలువురు శాపనార్థాలు పెట్టారు.

రోడ్డెంట.. పూల పంట

మండలంలోని పలు చోట్ల రోడ్లకు ఇరువైపులా ఎర్రతివాచీ పరిచినట్లుగా చెట్లకు పూసిన పూలు వాహనదారులను ఆకర్షిస్తున్నాయి. సాగర్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై గున్‌గల్ వద్ద యాచారం - చౌదర్‌పల్లి గ్రామాల మధ్య, యాచారం మల్కీజ్‌గూడ గ్రామాల మధ్య, మాలగూడ బాషమోనిగూడ గ్రామాల మధ్య ఉన్న చెట్లు ఆకర్షణీయమైన పూలతో కట్టిపడేస్తున్నాయి. ఎనిమిదేళ్ల క్రితం హరితహరం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలు నేడు ఏపుగా పెరిగి విరబూసి కనిపిస్తున్నాయి.

యాచారం, మే 1(ఆంధ్రజ్యోతి)



మే డే రోజున వలస కూలీలు మృతి

బైక్‌ను ఢీకొన్న టిప్పర్..

- ఘటనా స్థలంలో ఒకరు.. చికిత్స పొందుతూ మరొకరు దుర్మరణం

ఘటన స్థలం వద్ద మృతదేహం





అశోక్‌కుమార్ సాహు (ఫైల్)

కొత్తూర్, మే 1 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డి జిల్లా కొత్తూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని 44వ నంబర్ జాతీయ రహదారిపై జేపీ దర్గా చౌరస్తా వద్ద బుధవారం రాత్రి బైక్‌ను టిప్పర్ ఢీకొన్న ఘటనలో ఇద్దరు కూలీలు దుర్మరణం చెందారని ఎస్ఐ మురళీగౌడ్ తెలిపారు. బిహార్ రాష్ట్రానికి చెందిన అశోక్ కుమార్ సాహు(41), షాహనవాజ్(40) మూడేళ్ల క్రితం కొత్తూర్త్‌కు వచ్చి భూములకు ప్రీకాస్ట్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో ప్రీకాస్ట్ పనులు ముగించుకుని బైక్‌పై ఇంటికి వస్తుండగా జేపీ దర్గా చౌరస్తా సమీపంలో వెనుక నుంచి అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చిన టిప్పర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అశోక్‌కుమార్‌సాహు అక్కడికక్కడే మృతిచెందగా, తీవ్రంగా గాయపడ్డ షాహనవాజ్ షాద్‌నగర్ కమ్యూనిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. శవపరీక్ష అనంతరం మృతదేహాలను కుటుంబసభ్యులకు అప్పగించారు. శివకుమార్ సాహు భార్య బంధన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి చేస్తున్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కేశంపేట, మే 1(ఆంధ్రజ్యోతి): రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మండల పరిధిలోని కొత్తపేట ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల నుంచి మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతుల ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సూచించారు. ధాన్యం తాలు, చెత్త, తేమ లేకుండా చూసుకోవాలన్నారు. ధాన్యం నాణ్యతతో ఉంటే గిట్టుబాటు ధర వస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ గండ్ర జగదీశ్వర్ గౌడ్, సీఈవో అనిల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, డైరెక్టర్ భాస్కర్ గౌడ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గూడ వీరేశ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్, నాయకులు సురేష్ రెడ్డి, మహేష్, ఇబ్రహీం, కొడూరు రాములు, తైద పర్వతాలు, రావుల పెంటయ్య, సాయిలు, గిరిధర్ యాదవ్ తదిరులు పాల్గొన్నారు.

పడిపోయిన ఫలితాలు!

జిల్లాలో నిరాశపర్చిన టెన్త్ ఉత్తీర్ణత

25 పాఠశాలల్లో 50 శాతం కంటే తక్కువ ఫలితాలు

7





అవార్డు అందుకుంటున్న వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ, యస్‌జీఎం

నాట్కోకు బెస్ట్ మేనేజ్‌మెంట్ అవార్డు

కొత్తూర్, మే 1(ఆంధ్రజ్యోతి): మే డేను పురస్కరించుకొని నాట్కో గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌కు రాష్ట్ర ప్రభుత్వం బెస్ట్ మేనేజ్‌మెంట్ అవార్డును ప్రకటించింది. ఈమేరకు హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో లేబర్ అండ్ ఎంప్లాయ్‌మెంట్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ చేతుల మీదుగా నాట్కో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎ.లక్ష్మీనారాయణ, సీనియర్ జనరల్ మేనేజర్ ఎన్. సత్యనారాయణ, జనరల్ మేనేజర్ రమేష్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ కె.ప్రసాద్‌లు అవార్డు అందుకున్నారు. నాట్కో పరిశ్రమకు బెస్ట్ మేనేజ్‌మెంట్ అవార్డు లభించడం పట్ల ఉద్యోగులు, కార్మికులు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.

అభివృద్ధి పనులు వేగిరం

- 'కొడంగల్'కు భారీగా నిధులు
- రూ.12వేల కోట్లతో ముమ్మరంగా కొనసాగుతున్న పనులు
- ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు సీఎం రేవంత్‌రెడ్డి చొరవ
- కొడంగల్-నారాయణపేట లిఫ్ట్‌పై ప్రత్యేక ఫోకస్

కొడంగల్, మే 1(ఆంధ్రజ్యోతి): ఎన్నో ప్రాంతాలు అభివృద్ధి సాధిస్తున్నా.. మూరుమూల చారిత్రక ప్రాంతమైన కొడంగల్ మాత్రం వెనకబడే ఉంది. ఇక్కడి నుంచి ప్రాతినిథ్యం వహించిన ఎమ్మెల్యేలకు మంత్రి పదవులో, రాష్ట్రస్థాయి పదవులో రాక నిధుల్లేక అభివృద్ధి కాలేదు. ప్రస్తుతం కొడంగల్ నుంచి ఎమ్మెల్యేగా గెల్చిన రేవంత్‌రెడ్డి సీఎం కావడంతో తన నియోజకవర్గ అభివృద్ధిపై ఆయన స్పెషల్ ఫోకస్ పెట్టారు. వెనకబాటుకుగురైన ఈ ప్రాంతాన్ని మాజీ ముఖ్యమంత్రుల నియోజకవర్గాలైన పులివెందుల, కుప్పం, గజ్వేల్‌లకు ధీటుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించారు. కొడంగల్‌కు ఇప్పటికే రూ.12వేల కోట్ల మంజూరుతో పనులు చేస్తున్నారు. రానున్న మూడేళ్లలో రూ.10వేల కోట్లు కేటాయిస్తామని ముఖ్యమంత్రి ఇటీవల వెల్లడించారు.

ఊపందుకున్న అభివృద్ధి పనులు

గత ప్రభుత్వంలో కొడంగల్‌ను అప్పటి మంత్రి కేటీఆర్ దత్తత తీసుకున్నా ఆశించిన మేర అభివృద్ధి చేయలేదు. సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో నిధుల వరద పారుతోంది. 2023 డిసెంబరు 31న కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ(కడా)ని ఏర్పాటు చేశారు. దీంతో ప్రత్యేక అధికారులు, నిధులతో కేటాయింపుతో పనులు కొనసాగుతున్నాయి. ఇప్పటికే మంజూరైన రూ.12వేల కోట్లతో పనులు కొనసాగుతున్నాయి. కొడంగల్-నారాయణపేట ఎత్తిపోతల పథకం, మెడికల్, ఇంజినీరింగ్, వ్యవసాయ, వెటర్నరీ, నర్సింగ్, జూనియర్ కళాశాలలు నిర్మిస్తున్నారు. అవసరాల మేరకు రోడ్లు వేస్తున్నారు. ఇటీవల కొడంగల్ పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి అధికారులతో



కొనసాగుతున్న కొడంగల్ రోడ్డు నిర్మాణం

చర్చించి రానున్న మూడేళ్లలో మరో రూ.పదివేల కోట్లతో అభివృద్ధి పనులు చేస్తామని స్పష్టం చేశారు.

ఎడ్యుకేషన్ హబ్‌గా..

సీఎం విద్యాభివృద్ధిపై ఫోకస్ పెట్టడంతో కొడంగల్ ప్రాంతం ఎడ్యుకేషన్ హబ్‌గా రూపుదిద్దుకోనుంది. మెడికల్ కళాశాల ఏర్పాటుతో కొడంగల్ ఆస్పత్రిని 220 పడకలకు పెంచనున్నారు. రూ.224కోట్లతో మెడికల్ కళాశాల భవనం, నర్సింగ్, ఫిజియోథెరపి, పారా మెడికల్, సమీకృత గురుకులాలను నిర్మిస్తారు. ఇంటిగ్రేటేడ్ గురుకులానికి రూ.500కోట్లు, వెటర్నరీ కాలేజీకి రూ.360కోట్లు, దౌల్తాబాద్, బొంరాస్‌పేట్ మండలాల్లో జూనియర్ కళాశాలలకు రూ.102కోట్లు, ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలలకు రూ.33కోట్లు, మహిళా డిగ్రీ కళాశాలకు రూ.11కోట్ల చొప్పున వెచ్చించనున్నారు.

ముమ్మరంగా రోడ్ల పనులు

నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా రోడ్ల విస్తరణ పనులను ముమ్మరం చేశారు. సింగిల్ రోడ్లను డబుల్ చేస్తున్నారు. ఆర్అండ్‌బీ రూ.344కోట్లతో పనులు చేపట్టింది. రూ.800కోట్లతో గ్రామీణ రోడ్లు, తండాల రోడ్లకు రూ.30కోట్లు కేటాయించారు. కొడంగల్, కోస్గి మున్సిపాలిటీల్లో రూ.600కోట్లతో పనులు చేస్తున్నారు. ప్రతీ గ్రామం నుంచి మండల కేంద్రాలకు డబుల్ రోడ్లు వేస్తున్నారు.

ఎత్తిపోతలకు ఊతం

ఎత్తిపోతల పథకంతో రైతులకు తాగు, సాగునీరందించే దిశగా సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించారు.కొడంగల్-నారాయణపేట లిఫ్ట్‌కు రూ.3వేల కోట్లు కేటాయించి పనులు చేయిస్తున్నారు. అధికారులు భూ సేకరణలో నిమగ్నమయ్యారు. కొడంగల్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి రూ.16కోట్లు మంజూరు చేశారు.



కొనసాగుతున్న ఆస్పత్రి నిర్మాణ పనులు

దుద్యాల, పోలెపల్లి, లగచర్ల పరిధుల్లో 1,177 ఎకరాల్లో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు. సిమెంట్ పరిశ్రమల ఏర్పాటుకు ప్లాన్ ఆఫ్ యాక్షన్ రూపొందించారు.

అభివృద్ధిలో సహకరించాలి



విద్య, వైద్యం, ఉద్యోగ, వ్యాపార, వ్యవసాయ రంగాల్లో అభివృద్ధి సాధించి కొడంగల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఫోకస్ పెట్టారు. ఇప్పటికే రూ.వేలాది కోట్ల నిధులతో పనులు చేపట్టారు. మరిన్ని నిధులకు హామీ ఇచ్చారు. పార్టీలకతీతంగా అభివృద్ధిలో సహకరించాలి.

- తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి

యుద్ధ ప్రాతిపదికన పనులు



కొడంగల్ ప్రాంత అభివృద్ధిలో భాగంగా మంజూరైన నిధులతో వెనువెంటనే పనులు ముమ్మరంగా చేపడుతున్నాం. ప్రధానంగా విద్య, వైద్యం కోసం ప్రాధాన్యం ఇస్తున్నాం. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, తండాల రోడ్ల పనులు కొనసాగుతున్నాయి.

- వెంకట్‌రెడ్డి, కడా ప్రత్యేకాధికారి



జుంటివాగు చెక్‌డ్యాం వింగ్‌వాల్ ప్రస్తుతం కూలిపోయి ఇలా

జుంటివాగుపై పట్టింపేది?

- కూలిన చెక్‌డ్యాం వింగ్‌వాల్.. వృథాగా పోతున్న వరద నీరు
- వానాకాలం నీటి నిల్వ కష్టమే.. ఆందోళనలో రైతులు

బషీరాబాద్, మే 1 (ఆంధ్రజ్యోతి): బషీరాబాద్-తాండూరు మార్గంలోని జుంటివాగు చెక్‌డ్యాం వింగ్‌వాల్ కూలిపోయి వరద నీరంతా వృథాగా పోయింది. ఈ వింగ్‌వాల్‌ను పట్టించుకునే వారు కరువవడంతో చెక్‌డ్యాం ఆనవాళ్లు కోల్పోయే పరిస్థితి నెలకొందని సమీప గ్రామాల ఆయకట్టు రైతన్నలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈవాగు గుండా పరిసరాల్లో ఇరువైపులా పలువురు రైతుల బోరుబావులు ఉన్నాయి. వానాకాలంలో ఈవాగు చెక్‌డ్యాం పైనుంచి వరదనీటితో కళకళలాడుతూ ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో చెక్‌డ్యాం పైభాగంలో ఏడాదంతా నీరుండేదని రైతులు చెబుతున్నారు. ఈ వాగు చెక్ డ్యాం వింగ్‌వాల్ ఓ పక్క శిథిలావస్థకు చేరి పూర్తిగా కూలిపోవడంతో నీరు నిలవడంలేదు. అదేవిధంగా చెక్ డ్యాం తూము మరమ్మతుకు గురై, కింది భాగం గండిపడి వరదనీరంతా తరలిపోతున్నది. ఈ చెక్‌డ్యాం వింగ్‌వాల్‌కు మూడేళ్ల కిందట తాత్కాలికంగా మరమ్మతు చేపట్టినప్పటికీ మరింత కూలిపోయి నీరంతా ఖాళీ అయిందని రైతులు అంటున్నారు. ఈసారి వర్షాకాలం చెక్‌డ్యాం పైభాగంలో నీటినిల్వ కష్టమేనని రైతులు వాపోతున్నారు. ఇదంతా అధికారులకు తెలిసినా ఎవరూ ఇటువైపు కన్నెత్తి చూడటం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి సారించి జుంటివాగు చెక్‌డ్యాం వింగ్‌వాల్‌ను పునర్నిర్మించాలని రైతులు కోరుతున్నారు.

ఎల్‌ఆర్‌ఎస్ గడువును

సద్వినియోగం చేసుకోవాలి

ఆదిభట్ల, మే 1(ఆంధ్రజ్యోతి): లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్‌ఆర్‌ఎస్) గడువును ప్రభుత్వం మే 3 వరకు పొడిగించిందని, దరఖాస్తుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆదిభట్ల మున్సిపాలిటీ కమిషనర్ ఎన్.బాలకృష్ణ ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ఎల్ఆర్ఎస్ కోసం మొత్తం 17.619 దరఖాస్తులు రాగా.. 15,135 వేల ఫీజు చెల్లించాల్సి ఉందన్నారు. ఇప్పటివరకు 7,170 మంది దరఖాస్తుదారులు ఫీజు చెల్లించడంతో రూ.20.40 కోట్లు వచ్చాయన్నారు. ఇంకా ఎల్ఆర్ఎస్ పథకంలో 7,965 మంది ఫీజు చెల్లించాల్సి ఉందన్నారు. అదేవిధంగా ఎర్లీబర్డ్ స్కీమ్ కింద ఆస్తిపన్ను మీద 5 శాతం రాయితీతో గడువు వారం రోజులు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఆస్తిపన్నును ముందుగానే చెల్లించి 5 శాతం రాయితీ పొందాలని కమిషనర్ పేర్కొన్నారు.

తెలంగాణలో జీపీల పనితీరు భేష్



పల్లె ప్రకృతివనం వద్ద బీహార్ సర్పంచుల బృందం

షాబాద్, మే 1(ఆంధ్రజ్యోతి): తెలంగాణలో గ్రామ పంచాయతీల పనితీరు చాలా బాగుందని బీహార్ సర్పంచుల బృందం కితాబిచ్చింది. ఎస్ఐఆర్డీలో నిర్వహించే మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా గురువారం సర్పంచుల బృందం మండలంలోని సర్దార్‌నగర్, పోతుగల్, చందన్‌వెల్లిలో పర్యటించి వైకుంఠధామాలు, పల్లె ప్రకృతివనాలు, డంపింగ్ యార్డులు, క్రీడాప్రాంగణాలను పరిశీలించింది. వారితో పాటు ఎస్ఐఆర్డీ కో-ఆర్డినేటర్లు విద్యుల్లత, రాజేందర్, లత, మాజీ సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

పదిపోయిన ఫలితాలు!

'రంగారెడ్డి'లో నిరాశపర్చిన ఉత్తీర్ణత

» 25 పాఠశాలల్లో 50 శాతం కంటే తక్కువగా ఉత్తీర్ణత

» రేగడి దోస్వాడ, ఆకుతోటపల్లి స్కూళ్లలో ఒక్కో విద్యార్థి పాస్

» గణితం, సైన్స్ సబ్జెక్టుల్లోనే ఎక్కువ మంది ఫెయిల్

రంగారెడ్డి అర్బన్, మే 1(ఆంధ్రజ్యోతి): పదో తరగతి ఫలితాలు జిల్లాను నిరాశపరిచాయి. గతేడాది కంటే ఈసారి ఫలితాలు పడిపోయాయి. జడ్పీ, గవర్నమెంట్, మోడల్, కేజీబీవీల్లో 50 శాతం కంటే తక్కువగా రిజల్ట్ వచ్చినవి 25 ఉన్నాయి. ఎక్కువగా మాథ్స్, సైన్స్‌లో విద్యార్థులు ఫెయిలయ్యారు. జిల్లాలో 271 ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో 14,033 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా అందులో 3,787 మంది విద్యార్థులు ఫెయిలయ్యారు. 50 శాతం కంటే తక్కువ రిజల్ట్ వచ్చిన వాటిలో రెండు స్కూల్స్‌లో కేవలం ఒకరు చొప్పున పాస్ కావడం గమనార్హం.

జిల్లాలో ప్రభుత్వ ప్రైవేట్ కలుపుకుని మొత్తం 51,671 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా అందులో 45,386 మంది విద్యార్థులు పాసయ్యారు. ప్రభుత్వానికి సంబంధించి 271 ఉన్నత పాఠశాలలో 14033 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 3,787 మంది విద్యార్థులు ఫెయిలయ్యారు. అత్యధికంగా గణితంలో 2788 మంది, సైన్స్‌లో 1248 మంది ఫెయిలయ్యారు. తెలుగు సబ్జెక్టులో 526, హిందీలో 69, ఇంగ్లీష్‌లో 824, సాంఘిక శాస్త్రంలో 589 మంది ఫెయిలయ్యారు.

రెండు పాఠశాలల్లో ఒకే ఒక్కడు

జిల్లాలోని రెండు ఉన్నత పాఠశాలల్లో ఒకరు చొప్పున పాసయ్యారు. షాబాద్ మండలం రేగడిదోస్వాడ జడ్పీహెచ్ఎస్‌లో 7 మంది విద్యార్థులకు ఒక్కరు మాత్రమే పాసయ్యారు. 14.29 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి జడ్పీహెచ్ఎస్‌లో 10 మంది విద్యార్థులకు గాను ఒకే ఒక్కరు పాసయ్యారు. ఉత్తీర్ణత శాతం 10 నమోదు కావడం గమనార్హం.


ఒకే ఒక్క విద్యార్థి పాసైన ఆకుతోటపల్లి జెడ్పీ స్కూల్


ఒకే ఒక్క విద్యార్థి పాసైన రేగడి దోస్వాడ స్కూల్

'పది'లో వల్టీకొట్టిన పాఠశాలలివే!

పదో తరగతి ఫలితాల్లో 50శాతం కంటే తక్కువగా రిజల్ట్ వచ్చిన జాబితాలో జిల్లాలో 25 స్కూల్స్ ఉన్నాయి. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కుంతలూరు జడ్పీహెచ్ఎస్‌లో 45.45, పెద్ద అంబర్‌పేట్ సీటీడీఎం జడ్పీహెచ్ఎస్‌లో 60 48.33 శాతం ఉత్తీర్ణత నమోదైంది. చేవెళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 48.57, కేజీబీవీలో 47.92 శాతం ఉత్తీర్ణత నమోదైంది. చౌదరిగూడెం మండలం ఎదిరగ జడ్పీహెచ్ఎస్‌లో 59.21, ఇంద్రనగర్ జడ్పీహెచ్ఎస్‌లో 48.48, పెద్ద ఎల్కిచర్ల జడ్పీహెచ్ఎస్‌లో 44.29, ఫరూక్‌నగర్ మండలం విఠ్యాల జడ్పీహెచ్ఎస్‌లో 41.67 శాతం ఉత్తీర్ణత నమోదైంది. మొగిలిగిద్ద ఉన్నత పాఠశాలలో 40.68, కడ్తాల మండలం చరికొండ ఎంపీహెచ్ఎస్‌లో 31.82, ఎక్వాయిపల్లి జడ్పీహెచ్ఎస్‌లో 26.67, ముద్విన్ జడ్పీహెచ్ఎస్‌లో 15.00 శాతం ఉత్తీర్ణత నమోదైంది. అదేవిధంగా కేశంపేట మండలం నిర్ధవెల్లి జడ్పీహెచ్ఎస్‌లో 44.83, కొండారెడ్డిపల్లి జడ్పీహెచ్ఎస్‌లో 36.36, కొందుర్గు జడ్పీహెచ్ఎస్‌లో 47.73, ముట్పూర్ జడ్పీహెచ్ఎస్‌లో 35.90 శాతం ఉత్తీర్ణత నమోదైంది. మొయినాబాద్ మండలం తోల్‌కట్ట జడ్పీహెచ్ఎస్‌లో 26.67, చందానగర్ జడ్పీహెచ్ఎస్‌లో 42.86, శంకర్‌పల్లి మండలం మహాలింగపురం జడ్పీహెచ్ఎస్‌లో 47.83, జన్వాడలో 41.79, కొండకల్ పాఠశాలలో 40, శంకర్‌పల్లి బాలుర ఉన్నత పాఠశాలలో 37.50 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

వందశాతం ఫలితాలు సాధించిన గురుకుల విద్యార్థులు

చేవెళ్ల : మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలికా విద్యాలయం విద్యార్థులు పదో తరగతిలో సత్తా చాటారని ప్రిన్సిపాల్ సుష్మ తెలిపారు. పరిగి నియోజకవర్గంలోని బురాన్ పూర్‌నకు చెందిన పాఠశాల చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని సాగర్ ఇంజనీరింగ్ కళాశాలలో కొనసాగుతోంది. మొత్తం 67 మంది బాలికలు పరీక్షలు రాయగా అందరూ పాసయ్యారు. 35 మంది బాలికలు 500 పైగా మార్కులు సాధించారని చెప్పారు.

తగ్గిన మేడ్చల్ స్థానం

» రాష్ట్ర స్థాయిలో జిల్లాకు 28వ ర్యాంకు

» గతేడాది 27వ ర్యాంకు

మేడ్చల్ ప్రతినిధి, మే (ఆంధ్రజ్యోతి): పదో తరగతి ఫలితాల్లో మేడ్చల్ జిల్లా స్థానం ప్రతీ ఏడాది పడిపోతున్నది. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించడంతో పాటు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నది. పదోతరగతి ఫైనల్ పరీక్షలకు రెండు నెలల ముందు నుంచి విద్యార్థులకు స్నాక్స్ కూడా అందించి ప్రత్యేక తరగతులు నిర్వహించారు. ఇన్ని చేసినా గతేడాది కంటే జిల్లా ర్యాంకు ఒక స్థానం దిగజారింది. రాష్ట్ర స్థాయిలో గతేడాది 27వ స్థానం రాగా, ఈ ఏడాది 28వ స్థానంకు పడిపోయింది. గతేడాది జిల్లాలో 46,736మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 41,879మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 89.61శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 27వ స్థానంలో నిలిచింది. ఈఏడాది 47,235మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 42,870మంది ఉత్తీర్ణత సాధించారు. 90.76 శాతంతో రాష్ట్రంలో జిల్లా 28వ స్థానంలో నిలిచింది. నగరశివారులో అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకుపోతున్న మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా చదువులో మాత్రం వెనుకంజలో నిలుస్తున్నది. రాష్ట్ర రాజధానికి కూతవేటు దూరంలో ఉన్న మేడ్చల్ జిల్లా చదువులో వెనకబడటంపై పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఎంఈవోలు, ఉపాధ్యాయుల కొరత

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పదిఫలితాల్లో ఉత్తీర్ణత శాతం తగ్గడానికి ప్రధాన కారణం పాఠశాలల్లో సరిపడా ఉపాధ్యాయులు, ఎంఈవోలు లేకపోవడమే. ఉన్న ఉపాధ్యాయులకు అదనపు బాధ్యతలు అప్పగించడమూ ప్రధాన కారణంగా చెప్పవచ్చు. జిల్లాలో 15మండలాలు ఉండగా కేవలం ఇద్దరు ప్రధానోపాధ్యాయులకు ఇన్‌చార్జి ఎంఈవోలుగా బాధ్యతలు అప్పగించారు. వీరు హెచ్ఎంవో బాధ్యతలతో పాటు రోజూవారి రిపోర్టులపై సంతకాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు, ఉపాధ్యాయుల పర్యవేక్షణ వంటి వాటితోనే వారికి సరిపోతున్నది. దీంతో వారు విద్యాప్రమాణాల పెంపుపై దృష్టిసారించలేకపోతున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో నాలుగు నెలలు ముందునే సిలబస్‌ను పూర్తిచేసి రివిజన్ తరగతులు నిర్వహిస్తారు. ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రం ఉపాధ్యాయులు సిలబస్‌ను సకాలంలో పూర్తి చేయలేకపోతున్నారు. ఈ ప్రభావం ఫలితాలపై పడుతున్నది. వందకు వందశాతం ఉత్తీర్ణత సాధించింది కేవలం మూడు పాఠశాలల్లోనే. ప్రతీఏడాది పది ఫలితాల్లో దిగజారుతున్న జిల్లాను మెరుగ్గా తీర్చిదిద్దాలంటే ఉన్నతాధికారులు దృష్టిసారించాల్సిందే.


పరిగిలో సమ్మర్ క్యాంపులో విద్యార్థులతో పీఈటీలు

సమ్మర్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

పరిగి, మే 1(ఆంధ్రజ్యోతి): సమ్మర్ స్పోర్ట్స్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని జోనల్ కార్యదర్శి ఎండీ ఖాజా, స్పోర్ట్స్ ఫౌండేషన్ చైర్మన్ హైదర్‌పటేల్‌లు అన్నారు. పరిగిలోని జడ్పీహెచ్ఎస్ నం.1 పాఠశాలలో కొనసాగుతున్న సమ్మర్ వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని గురువారం సందర్శించారు. ఆయన మాట్లాడుతూ.. క్రీడాకారులను అన్ని విధాలా ప్రోత్సహిస్తామన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షురాలు విజయరేఖ, సభ్యులు గోవర్ధన్‌రెడ్డి, నవీన్, నరేష్‌కుమార్, పీడీ ఖాజా, రాజు పాల్గొన్నారు.


విష్ణుగూడెంలో ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

ఆలయ భూమి కబ్జా చేశారని ఆందోళన

పూడూరు, మే 1(ఆంధ్రజ్యోతి): ఆలయ భూమిని కబ్జా చేశారని గ్రామస్తులు ఆందోళనకు దిగారు. ఎన్కెపల్లి శివారు విష్ణుగూడెం హనుమాన్ ఆలయ భూమిని కొందరు కబ్జాచేశారని గ్రామస్తులు ఆరోపించారు. గురువారం గ్రామస్తులంతా ఆలయ వద్దకు చేరుకుని నిరసనకు దిగారు. కబ్జాచేసిన భూమిని వెంటనే విడిపించి, కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.


విలేకరులతో మాట్లాడుతున్న బడిగోనిబాయి గ్రామస్తులు

బడిగోనిబాయికి రోడ్డు సౌకర్యం కల్పించాలి

దౌల్తాబాద్, మే 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దేశాయిపల్లి గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామం బడిగోని బాయి గ్రామానికి రోడ్డు సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు వాపోయారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. రోడ్డు సౌకర్యం లేకపోవడంతో విద్య, ఉపాధి, అత్యవసర వైద్యం లాంటి వాటికి నోచుకోక నరకయాతన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు రోడ్డు సౌకర్యం కల్పిస్తామని ఇస్తున్న హామీలు అమలుకు నోచుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కృష్ణ, శారద, సాయమ్మ, లలిత, వెంకటమ్మ, లావణ్య, మౌనిక, స్వాతి, చంద్రప్ప, ఆశప్ప తదితరులు పాల్గొన్నారు.

ఇంకుడు గుంతలతో రైతులకు మేలు

నవాబుపేట, మే 1 (ఆంధ్రజ్యోతి): ఇంకుడు గుంతలతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఏపీవో లక్ష్మీదేవి అన్నారు. మండలంలోని వట్టిమీనపల్లి గ్రామ సమీపంలో గురువారం రైతు సంగయ్య పొలంలో 20మీటర్ల పొడవు ఇంకుడు గుంత పనులను ఉపాధి కూలీలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఈసీ జ్యోతి, టీఏలు భాస్కర్, శ్రీరాములు, రవి తదితరులు పాల్గొన్నారు.


కరాటే శిక్షణ పొందుతున్న విద్యార్థులు

ఆత్మరక్షణకు కరాటే దోహదం

దోమ, మే 1 (ఆంధ్రజ్యోతి): ఆత్మరక్షణకు కరాటే దోహదపడుతుందని మాస్టర్ రాములు అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారంఉచిత కరాటే శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. చిన్న తనం నుంచే కరాటే నేర్చుకోవడంతో ధృడత్వం, ఆత్మస్థైర్యం పెంపొందించుకోవచ్చు అన్నారు. విద్యార్థులు ఉచిత కరాటే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు.


సన్నధాన్యం కొనుగోలును ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ

ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దు

బొంరాస్‌పేట్, మే 1 (ఆంధ్రజ్యోతి): రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని పీఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ అన్నారు. మండల కేంద్రంలో సన్నధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు సన్నధాన్యానికి బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ ఉపాధ్యక్షుడు కృష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సింహులుగౌడ్, రాంచంద్రారెడ్డి, వెంకట్రాములుగౌడ్, మల్లికార్జున్, రైతులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో చలివేంద్రాలు ఏర్పాటు


చలివేంద్రం ఏర్పాటు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఘట్‌కేసర్ రూరల్, మే 1 (ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు సింగిల్‌విండో మాజీ డైరెక్టర్ గాయారు విశ్వనాథం తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీలోని ఎదులాబాద్, పోతరాజిగూడ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాల్లో గురువారం ఆయన చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. సింగిల్‌విండో డైరెక్టర్ కొమ్మిరెడ్డి ఉదయ్‌కుమార్‌రెడ్డి, కీసరగుట్ట ఆలయ కమిటీ డైరెక్టర్ సామల అమర్, నాయకులు రమేష్, పోలు కుమార్, రాజేష్, అర్జున్, సురేష్, గణేష్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో పారదర్శక పాలన

» ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి


నర్సింహారెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

ఆమనగల్లు, మే 1(ఆంధ్రజ్యోతి): ప్రజలకు మెరుగైన, పారదర్శక పాలన అందించేందుకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టిందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పాలన దక్షత, సాహసోపేత నిర్ణయాలతో ఏడాదిన్నర కాలంలో రాష్ట్రం అద్భుత విజయాలు సాధించిందన్నారు. ఆమనగల్లు, కడ్తాల మండలాల్లో గురువారం ఎమ్మెల్యే పర్యటించారు. ఆరుగురు లబ్ధిదారులకు మంజూరైన రూ.7.90 లక్షల ఎల్వోసీలను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే అందజేశారు. నాయకులు శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, యాట నర్సింహ, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, కేశవులు, తాళ్ల రవీందర్, జగన్, సురేందర్ రెడ్డి, బాబా, విజయ్‌రాథోడ్, జక్కు అనంత రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

మాడ్గుల : కాంగ్రెస్ జిల్లా నాయకుడు మాడ్గుల మాజీ సర్పంచ్ సూదిని కొండల్ రెడ్డి తండ్రి నర్సింహారెడ్డి బుధవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. నర్సింహారెడ్డి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. సురేందర్ రెడ్డి, ధర్మారెడ్డి, సూదిని కోదండ వెంకట్‌రెడ్డి, గిరి, మిద్దె రాములు తదితరులు ఉన్నారు.

జూనియర్ సివిల్ జడ్జీలుగా యువ న్యాయవాదులు

» మొదటి ప్రయత్నంలోనే ఉద్యోగాలు


సి. మన్వీర్


మధులిక తేజ

షాద్‌నగర్ అర్బన్, మే 1(ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ పట్టణానికి చెందిన ఇద్దరు యువ న్యాయవాదులు మొదటి ప్రయత్నంలోనే జూనియర్ సివిల్ జడ్జీలుగా ఎంపికైనారు. షాద్‌నగర్ సీనియర్ న్యాయవాది మంగు మోహన్‌రావు అల్లుడు సి.మన్వీర్ జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైనారు. ఎల్ఎల్‌బీ, ఎంబీఏ చదివిన మన్వీర్ కొన్నేళ్లుగా అమెజాన్ కంపెనీలో హెచ్ఆర్‌గా పనిచేసి, ఏడాది నుంచి తన మామ మోహన్‌రావు వద్ద జూనియర్ అడ్వొకేట్‌గా పనిచేస్తున్నారు. అలాగే షాద్‌నగర్ పట్టణానికి చెందిన డాకన్నగారి ప్రభాకర్ చిన్న కుమార్తె మధులిక తేజ కూడా మొదటి ప్రయత్నంలోనే జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైనారు. ఎల్ఎల్‌బీ పూర్తిచేసిన మధులిక, అడ్వొకేట్‌గా ప్రాక్టీస్ చేయకుండానే జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికై ప్రతిభ చాటుకుంది.

కులగణన నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వ విజయం

కడ్తాల్, మే 1(ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని కేంద్రం తీసుకున్న నిర్ణయం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ విజయమని డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహులు అన్నారు. దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి కులగణన చేపట్టడం జరిగిందన్నారు. కడ్తాల మండల కేంద్రంలో గురువారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జగణనతో పాటు కులగణన చేపట్టాలని కేంద్రం తీసుకున్న నిర్ణయం హర్షదాయకమన్నారు. కులగణన పారదర్శకంగా చేపట్టి గడువులోపు పూర్తి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం దూర దృష్టితో నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బీచ్యానాయక్, నాయకులు చేగూరి వెంకటేశ్, బోసు రవి, రాజేశ్, జహంగీర్‌అలీ, మల్లేశ్‌గౌడ్, మంకి శ్రీను, యాదగిరిరెడ్డి, సత్యం యాదవ్, శ్రీకాంత్, బుచ్చయ్య, భానుకిరణ్ తదితరులు ఉన్నారు.

ఆగని ఇసుక అక్రమ రవాణా

» పట్టించుకోని అధికారులు


దుప్‌చర్లలో ఇసుకను లోడ్ చేస్తున్న ట్రాక్టర్లు

బొంరాస్‌పేట్, మే 1 (ఆంధ్రజ్యోతి): అడ్డు అదుపు లేని అక్రమ ఇసుక దందా మే డే రోజు కూడా కొనసాగింది. రెవెన్యూ అధికారులు మాముళ్లకు ఆశపడి అనుమతులు ఇస్తూ చేతులు దులుపుకుంటున్నారు. బొంరాస్‌పేట్ మండలం దుప్‌చర్ల గ్రామంలో అధికారుల నివేదికల మేరకు వాగు నుంచి గ్రామం వరకు ట్రాక్టర్లకు అనుమతులు ఇస్తూ అక్కడి నుంచి జేసీబీల సాయంతో టిప్పర్ల ద్వారా కొడంగల్ ప్రాంతానికి తరలించేందుకు అనుమతులు ఇస్తున్నారు. అనుమతి పత్రాల్లో సెలవు కానీ, సమయ పాలన ఎలాంటి నిబంధనలు లేవు. ఒక్కో రోజు 20 నుంచి 30 ట్రాక్టర్ల వరకు ఒక్కో ట్రిప్పు చొప్పున తరలించేందుకు అనుమతి ఇస్తున్నారు. అనుమతులు ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగించేందుకు అవకాశం ఇచ్చినా వాగు నుంచి దుప్‌చర్ల వరకు మూడు కిలో మీటర్ల దూరం ఉండటంతో ఒక్కో ట్రాక్టర్ 10 నుంచి 15ట్రిప్పుల ఇసుకను డంపు చేస్తున్నాయి. ఈ డంపులను ఉదయం 9గంటల నుంచి మొదలుకొని రాత్రిళ్లు కూడా టిప్పర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరించడంతో అక్రమ ఇసుక దందా జోరుగా కొనసాగుతోంది. గ్రామ పంచాయతీ అధికారి కూడా తనకు పనులు ఉన్నాయని ఇసుక దందాతో తనకు ఎలాంటి సంబంధం లేదని తప్పించుకుంటున్నాడు. అనుమతులు పొందిన కొడంగల్‌తో పాటు నాగారం, పరిగి, పగిడ్యాల, కోస్గి వైపు ఇసుకను తరలిస్తూ వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమ ఇసుక దందా మండల కేంద్రం మీదుగా కొనసాగుతుండటంతో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు కోసం సమావేశమైన కాంగ్రెస్ మండల నాయకులు ప్రశ్నించారు. ఈ విషయంపై స్థానిక రెవెన్యూ అధికారులను ఫోన్ ద్వారా సంప్రదించగా స్పందించకపోవడంతో అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికైనా అక్రమ ఇసుక దందాను అడ్డుకునేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అక్రమ ఇసుక దందాపై ఆంధ్రజ్యోతి రెవెన్యూ అధికారులను ఫోన్‌లో సంప్రదించగా స్పందించలేదు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ దృష్టికి తీసుకెళ్లగా మే డే అయినా ప్రత్యేక పరిస్థితుల కారణంగా అనుమతులు ఇచ్చి ఉండొచ్చని తెలిపారు.

ఎవరూ పట్టించుకోవడం లేదు



అక్రమ ఇసుక దందా యథేచ్ఛగా కొనసాగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. మే డే సెలవు దినమైనా ఇసుక రవాణాకు ఎలా అనుమతి ఇచ్చారో రెవెన్యూ అధికారులు.. వారు చూసీచూడనట్లుగా వ్యవహరించడంతో దందా కొనసాగుతోంది. ఇప్పటికైనా అధికారులు చర్యలు చేపట్టాలి.

-మల్లేశ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్, తుంకిమెట్ల

కొండపల్లి డెయిరీ కేసులో ఇద్దరి అరెస్టు

హైదరాబాద్ సిటీ, మే 1(ఆంధ్రజ్యోతి): కొండపల్లి డెయిరీ ఫామ్ పేరుతో మోసానికి పాల్పడిన ఇద్దరు నిర్వాహకులను గురువారం అరెస్టు చేసినట్టు సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం డీసీపీ కె. ప్రసాద్ చెప్పారు. నిర్వాహకులైన వేముల సుబ్బారావు, వేముల కుమారిలను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్ పక్కన ఉన్న నాగిరెడ్డిపల్లిలో కొండపల్లి డెయిరీ ఫామ్ పేరుతో సుబ్బారావు, కుమారితోపాటు మరో వ్యక్తి కె.రెడ్డప్పలు వ్యాపారం నిర్వహిస్తున్నారు. తమ వద్ద వందలాది గేదెలు ఉన్నాయని, పెట్టుబడులు పెడితే ప్రతి నెలా మంచి ఆదాయం ఉంటుందని ఓ పత్రికలో ప్రకటన ఇచ్చారు. దానికి స్పందించి 41 మంది నుంచి సుమారు రూ.9 కోట్లను పెట్టుబడిగా పెట్టారు. ఒకటి రెండు నెలల పాటు చెప్పిన ప్రకారం లాభాలు ఇచ్చినా తరువాత మానేశారు. దీనిపై గట్టిగా నిలదీస్తే గేదెలను విక్రయించి డబ్బులను ఇస్తానని చెప్పారు. అయినా ఇవ్వకపోవడంతో బాధితులు పోలీసులను ఆశ్రయించడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సామాజిక ఐక్యతకే కులగణన


మాట్లాడుతున్న కర్నాటి విక్రమ్‌రెడ్డి

ఆమనగల్లు : దేశంలో సామాజిక ఐక్యత దెబ్బతినకుండా ఉండాలన్నదే బీజేపీ ప్రభుత్వ లక్ష్యమని, అందుకే దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతో పాటు కులగణన నిర్వహించాలని మోదీ సర్కార్ నిర్ణయం తీసుకుందని బీజేపీ ఆమనగల్లు మున్సిపాలిటీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి అన్నారు. పట్టణంలో గురువారం విలేకరుల సమావేశంలో విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాల వల్ల సామాజిక ఐక్యత దెబ్బతినకుండా ఉండేందుకు కులగణన జనాభా లెక్కల్లో భాగంగా పారదర్శకంగా నిర్వహించాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించడం హర్షదాయకమన్నారు. కులగణనతో అన్ని సామాజిక వర్గాలకు లబ్ధిచేకూరుతుందని విక్రమ్ రెడ్డి తెలిపారు. సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాంపాల్‌నాయక్, మాజీ వైస్‌చైర్మన్ దుర్గయ్య, బీజేపీ నాయకులు ఉన్నారు.

తెలంగాణలో కులగణన దేశానికే ఆదర్శం

కేశంపేట, మే 1(ఆంధ్రజ్యోతి): కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని హామీ ఇచ్చిందని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపట్టి దేశానికే ఆదర్శంగా నిలిచిందని.. నేడు దేశవ్యాప్త జన గణన, కుల గణన చేపట్టేందుకు కేంద్రం నిర్ణయం తీసుకుందని కాంగ్రెస్ పార్టీ కేశంపేట మండలాధ్యక్షుడు గూడ వీరేష్ అన్నారు. పలువురు నాయకులతో కలిసి కొత్తపేటలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భారత్ జోడో యాత్రలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దేశ వ్యాప్తంగా కులగణన చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఆయన ఆలోచనలు ప్రజలల్లోకి వెళ్లేసరికి బీజేపీ దేశ వ్యాప్త జన, కుల గణనకు నిర్ణయం తీసుకుందని తెలిపారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్, భాస్కర్‌గౌడ్, అనసూయమ్మ, తైద పర్వతాలు, తదితరులు పాల్గొన్నారు.

'గాలికుంటు' టీకాలు వేయించుకోవాలి

మొయినాబాద్ రూరల్, మే 1(ఆంధ్రజ్యోతి): పాడి రైతులు పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని మొయినాబాద్ మండల పశువైద్యాధికారి అహ్మద్ సూచించారు. గురువారం చిన్నమంగళారంలో టీకాలు వేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 15 వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో పాడి పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయడం జరుగుతుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధుల నుంచి తమ పశువులను కాపాడుకునేందుకు టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని సూచించారు. చిన్నమంగళారంలో 244 పశువులకు టీకాలు వేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో సిబ్బంది ప్రసన్నకుమార్, భీంరావు, ఫెురమియా రైతులు పాల్గొన్నారు.

వేసవి తరగతులు ప్రారంభం

దోమ, మే 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బొంపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం ఎంఈవో వెంకట్ వేసవి తరగతులను ప్రారంభించారు. అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షఫీ ఇండో గ్లోబల్ ఎడ్యుకేషన్ అవార్డును అందుకోవడంతో గ్రామస్థులతో కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోళ్ల సురేశ్, మాజీ ఎంపీటీసీ రాములు, నసీమా బేగం, చంద్రశేఖర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

'చలో ఏర్పుమళ్ల' పోస్టర్ ఆవిష్కరణ

బొంరాస్‌పేట్, మే 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఏర్పుమళ్లలో ఈనెల 4న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణను జయప్రదం చేయాలని అంబేడ్కర్ ప్రజా సంఘాల నాయకులు కోరారు. మండల కేంద్రంలో విగ్రహ ఆవిష్కరణ పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. రమేశ్ బాబు, చంద్రయ్య, సాయిలు, లక్ష్మయ్య, వెంకటయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

ఊరూవాడా మే డే వేడుకలు

ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మే డేను గురువారం జిల్లావ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. కార్మిక సంఘాలు, పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో కార్మికులు, నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. కేక్‌లు కట్ చేసి కార్మికులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా జెండాలను ఎగురవేసి ర్యాలీలు నిర్వహించారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు.


షాద్‌నగర్ అర్బన్ : ర్యాలీ నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు


శంషాబాద్ : జెండా ఎగురవేస్తున్న సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు


కడ్తాల : కేక్ కట్ చేస్తున్న యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యామ రాజేశ్, తదితరులు


కొత్తూర్ : పారిశ్రామికవాడ వద్ద టీఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరిస్తున్న యూనియన్ అధ్యక్షుడు యాదగిరి చారి


యాచారం : జెండాను ఆవిష్కరిస్తున్న సీపీఎం జిల్లా కార్యదర్శి యాదయ్య


శంకర్‌పల్లి : జెండాను ఎగురవేస్తున్న ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి


మహేశ్వరం : మంఖాల్ పారిశ్రామిక వాడలో జెండాను ఆవిష్కరిస్తున్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రవికుమార్


ఇబ్రహీంపట్నం : జెండావిష్కరణలో సీఐటీయూ నాయకులు



చేవెళ్ల : జెండా ఎగురవేస్తున్న సీపీఐ నాయకులు


కందుకూరు : నేదునూరులో మేడే వేడుకల్లో సీపీఎం నాయకులు శ్రీనివాస్, కుమార్


'భూ భారతి'తో హక్కులు భద్రం

(5వ పేజీ తరువాయి)

నిర్ణయం తీసుకుంటాం. వీటన్నింటిపై ప్రజలకు అవగాహన అవసరం.

పక్కా రికార్డులతో రిజిస్ట్రేషన్లు

పక్కా రికార్డులుంటేనే భూముల రిజిస్ట్రేషన్లు జరుగుతాయి. గతంలో వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ సమయంలో మ్యాపులు, అదనపు సమాచారం పొందుపరచాల్సి ఉంటే వీలయ్యేది కాదు. ఇప్పుడు సర్వే మ్యాపులు పెట్టడం కొత్తచట్టం ప్రకారం తప్పనిసరి. ఇందుకోసం ప్రతి గ్రామ రెవెన్యూ మ్యాప్‌లను భూభారతిలో అప్‌లోడ్ చేస్తున్నాం. సర్వేయర్లు ఇచ్చిన మ్యాపుల ఆధారంగా రిజిస్ట్రేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలి. వీటిని అధికార యంత్రాంగం పరిశీలించి అంతా పక్కాగా ఉంటేనే రిజిస్ట్రేషన్‌కు అనుమతి ఇస్తారు. ధరణి మాదిరిగానే వ్యవసాయ భూముల అమ్మకాలు, కొనుగోళ్లు జరుగుతాయి. ఒకే రోజు రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ జరుగుతుంది. అయితే, ధరణి సమయంలో సదరు సర్వేనంబర్ ప్రభుత్వ భూమి అని తెలిసినా స్లాట్ బుక్ అయితే రిజిస్ట్రేషన్ నిలిపివేయడానికి అధికారులకు అధికారం లేదు. ఒకసారి స్లాట్ బుక్ అయిన తర్వాత ధరణిలో రిజిస్ట్రేషన్ జరిగిపోయేది. ఇప్పుడు ప్రభుత్వ భూములు ఇందులో ఉంటే రిజిస్ట్రేషన్‌ను నిలిపివేసే అధికారం తహసీల్దార్‌కు ఇచ్చారు. అలాగే ధరణి చట్ట ప్రకారం సొంత డాక్యుమెంట్ రాసుకునేందుకు అవకాశం లేదు. ఇప్పుడు ఈ అవకాశం కల్పించారు. గతంలో 1971 చట్ట ప్రకారం హక్కుల రికార్డుగా ఉన్న 1బీ రికార్డే ధరణి చట్టం కింద హక్కుల రికార్డుగా కొనసాగుతోంది. ఎలాంటి కొత్త రికార్డు రూపొందించ లేదు. రికార్డు సవరణ కోసం ధరణి చట్టంలో ఎలాంటి నిబంధన లేదు. అయితే, ఇప్పుడు ప్రజలు హక్కుల రికార్డు సవరణ కోరవచ్చు. అదేవిధంగా రీసర్వే



చేసి కొత్త హక్కుల రికార్డులు పొందవచ్చు.

రెండంచల్లో రికార్డులు భద్రం

రెవెన్యూ రికార్డులన్నీ కంప్యూటరీకరించడం తోపాటు మాన్యువల్‌గా కూడా పత్రాలను భద్రం చేస్తారు. సెక్షన్ 13 ద్వారా గ్రామ పహాణీ, ప్రభుత్వ భూముల రిజిస్టర్, మార్పుల రిజిస్టర్, నీటి వనరుల రిజిస్టర్లను పక్కాగా నిర్వహించాలని కొత్త చట్టం చెబుతోంది. దీని ప్రకారం భూమి హక్కుల రికార్డులోని వివరాలన్నీ ఆన్‌లైన్ ద్వారా పొందుపరుస్తారు. మ్యుటేషన్ జరిగిన ప్రతిసారి ఆన్‌లైన్‌లో గ్రామ లెక్కల్లో మార్పులు జరుగుతాయి. ప్రతీ సంవత్సరం డిసెంబరు 31న గ్రామ రెవెన్యూ రికార్డులను ప్రింట్ తీసి భద్రపరుస్తారు. అంటే మాన్యువల్ రికార్డు కూడా అందుబాటులో ఉంటుంది.

అన్నింటిపైనా అప్పీల్‌కు అవకాశం

గతంలో రెవెన్యూ అధికారుల నిర్ణయాలకు సంబంధించి అభ్యంతరాలు ఉంటే కోర్టుకు వెళ్లడం తప్పా మరో మార్గం లేదు. అయితే ఇప్పుడు తహసీల్దార్లు చేసిన మ్యూటేషన్లపై, లేదా తహసీల్దార్లు జారీ చేసిన పట్టాదారు పాస్‌పుస్తకాలు, లేదా భూదార్‌పై అభ్యంతరాలుంటే ఆర్డీవోకు అప్పీల్ చేసుకోవచ్చు. ఆర్డీఓ తీర్పులపై అభ్యంతరాలుంటే కలెక్టర్‌కు రెండో అప్పీల్ చేసుకోవచ్చు. కలెక్టర్ తీర్పులపై అభ్యంతరాలు ఉంటే భూమి ట్రిబ్యునల్‌కు అప్పీల్ చేసుకోవచ్చు. ఇలా అధికారులు తీసుకునే ఇతర ఏ నిర్ణయంపైన అయినా తర్వాత స్థానంలో ఉన్న అధికారి లేదా వ్యవస్థ వద్దకు అప్పీల్ చేసుకునే అవకాశం ఉంది. ధరణిలో ఈ వ్యవస్థలేదు. ఏ అభ్యంతరం ఉన్నా కోర్టుకు వెళ్లాల్సిందే.

మోసాలకు నేరుగా చెక్

కాగా, మోసపూరితంగా భూ హక్కుల రికార్డులు మార్చి ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్ ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే వీటిపై తక్షణ చర్యలు ఉంటాయి. ఇలాంటి అక్రమాలపై సెక్షన్ 16 కింద పౌరులు ఎవరైనా భూపరిపాలన ప్రధాన కమిషనర్(సీసీఎల్ఏ)కు ఫిర్యాదు చేసి వీటిని రద్దు చేయాలని కోరితే నేరుగా దీనిపై సీసీఎల్ఏ తనంతతానుగా చర్యలు తీసుకోవచ్చు.

సాదాబైనామా సమస్యలు పరిష్కారం

భూభారతి ద్వారా సాదాబైనామా సమస్యలు కూడా వెంటనే పరిష్కారం కానున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో 2014 జూన్ 2వ తేదీ కంటే ముందు వ్యవసాయ భూమిని సాదాబైనామా ద్వారా ఎవరైనా కొనుగోలు చేసి 12 ఏళ్లుగా అనుభవంలో ఉంటే వారందిరికీ హక్కులు కల్పించబడతాయి. అయితే తప్పనిసరిగా గతంలో దరఖాస్తు చేసుకుని ఉండాలి. గతంలో అంటే 12 జనవరి 2020 నుంచి 10 నవంబర్ 2020 మధ్య కాలంలో సాదాబైనామాల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించింది. ఆ సమయంలో దరఖాస్తు చేసుకున్న చిన్న, సన్నకారు రైతుల సాదాబైనామాలు వెంటనే పరిష్కరిస్తాం. వీటిపై పూర్తి అధికారం ఆర్డీఓలకు ప్రభుత్వం ఇచ్చింది. ఆర్డీఓ క్షేత్రస్థాయికి వెళ్లి విచారణ జరిపి అర్హత ఉన్న వారందరికీ హక్కులు కల్పిస్తారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా దరఖాస్తుదారుల నుంచి ప్రస్తుత రిజిస్ట్రేషన్, స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారు. హక్కుల రికార్డుల్లో నమోదు చేసి పట్టాదారు పాస్‌పుస్తకం ఇస్తారు.

నెల రోజుల్లోనే వారసత్వ హక్కులు

వారసత్వ హక్కుల కోసం ఏళ్లతరబడి తిరగాల్సిన పనిలేదు. సెక్షన్- 7 కింద వారసత్వ హక్కులు కల్పించే అధికారం తహసీల్దార్లకు ఈ చట్టం కల్పించింది. దరఖాస్తుపై తహసీల్దార్ నేరుగా విచారణ జరిపి నెల రోజుల్లోనే కచ్చితంగా ఈ సమస్య పరిష్కరించాలి. లేదంటే ఆటోమెటిక్‌గా దరఖాస్తుదారునికి మ్యుటేషన్ జరిగిపోతుంది. భూహక్కులు పాత పాస్ పుస్తకం ఉంటే అందులో నమోదు చేస్తారు. లేదా కొత్త పాస్ బుక్ జారీ చేస్తారు. దరఖాస్తుదారులు ప్రభుత్వం నిర్దేశించిన మ్యుటేషన్ ఫీజు చెల్లించి దరఖాస్తుతో పాటు వారసుల ఒప్పందపత్రం లేదా వీలునామా కాపీ, భూ సర్వే పటం అందజేయాలి. ధరణిలో చట్ట ప్రకారం మ్యుటేషన్ చేసే ముందు విచారణ లేదు. దీని వల్ల వారసుల మధ్య వివాదాలు ఏర్పడ్డాయి. అలాగే సివిల్ లేదా రెవెన్యూ కోర్టు తీర్పులు, లోక్ అదాలత్ అవార్డు, అసైన్డ్ పట్టా, 38 ఈ సర్టిఫికెట్, 13 బీ సర్టిఫికెట్, ఓఆర్సీ, సేల్ సర్టిఫికెట్ మొదలగు వాటి ద్వారా హక్కులు సంక్రమిస్తే దీనిపై ఆర్డీవోకు దరఖాస్తు చేసుకోవాలి. వీటిని పరిశీలించి హక్కుల రికార్డుల్లో మార్పులు చేసి పట్టాదారు పాస్‌పుస్తకాలు జారీ చేస్తారు.

పేదల ఆరోగ్య పరిరక్షణకు పెద్దపీట


నాయకులతో కలిసి చెక్కు అందజేస్తున్న బాబా

ఆమనగల్లు, మే 1(ఆంధ్రజ్యోతి): పేదల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కేఎన్ఆర్ సేవాదల్ వ్యవస్థాపక అధ్యక్షుడు మెకానిక్ బాబా, జిల్లా అధ్యక్షుడు విజయ్ రాథోడ్‌లు అన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ నవచైతన్య కాలనీకి చెందిన జి.దేవమ్మకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.32 వేలు మంజూరయ్యాయి. గురువారం ఆమనగల్లు పట్టణంలో దేవమ్మకు బాబా, విజయ్‌రాథోడ్‌లు స్థానిక నాయకులతో కలిసి చెక్కును అందజేశారు. సురేశ్, మహేశ్, కొండల్ రెడ్డి, అయోధ్య, జంతుక మహేశ్, శ్రీశైలం, రాజు, సయ్యద్, నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

కేశంపేట, మే 1(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కొత్తపేటకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు దండె సురేశ్(32) బుధవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, కేశంపేట మాజీ ఎంపీపీ వై.రవీందర్ యాదవ్ గురువారం సురేశ్ మృతదేహానికి నివాళులర్పించి, మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. పార్టీ తరఫున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మృతదేహం వద్ద సురేశ్ భార్య రోదనలు మిన్నంటాయి. వారి పిల్లలను చూసి ప్రతి ఒక్కరూ చలించిపోయారు. కేశంపేట మాజీ ఎంపీటీసీ మల్లేష్ యాదవ్, ఉపసర్పంచ్ నరేష్ యాదవ్, జగన్ రెడ్డి, నవీన్ కుమార్‌లు పరామర్శించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

తలకొండపల్లి, మే 1(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన బాలమ్మ, మల్లేశ్, మహ్మద్ ఖదీర్‌లు అనారోగ్యంతో మృతిచెందారు. మృతుల కుటుంబాలను గురువారం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, పీసీసీ కిసాన్‌సెల్ కార్యదర్శి మోహన్‌రెడ్డిలు పరామర్శించారు. మృతుల కుటుంబాలకు ప్రభాకర్‌రెడ్డి ఒక్కో కుటుంబానికి రూ.3వేలు సమకూర్చగా స్థానిక నాయకులు అందజేశారు. నాయకులు అజీమ్, రవీందర్ యాదవ్, డిగ్రీ కృష్ణ, నరేశ్, రామ్మోహన్ రెడ్డి, రమేశ్, గోపాల్ రమేశ్, ఆంజనేయులు, శ్రీను తదితరులు ఉన్నారు.

అంబేడ్కర్ యువజన సంఘం నూతన కమిటీ

శంషాబాద్, మే 1(ఆంధ్రజ్యోతి): శంషాబాద్ మున్సిపాలిటీ కొత్వాల్‌గూడ బస్తీకి చెందిన కొత్వాల్‌గూడ అంబేడ్కర్ సంఘం నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చేవెళ్ల గిరి, ప్రధాన కార్యదర్శిగా రాకేష్, కోశాధికారిగా రాహుల్, ఉపాధ్యక్షులుగా సి.విజయ్, జాయింట్ సెక్రటరీగా శ్రీనివాస్, శేఖర్, సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని గ్రామస్తులు సన్మానించారు.

వర్షానికి దెబ్బతిన్న వరి పంట పరిశీలన

మాడ్గుల, మే 1(ఆంధ్రజ్యోతి) : కలకొండలో బుధవారం కురిసిన వర్షానికి దెబ్బతిన్న వరి పంటను వ్యవసాయాధికారి అరుణకుమారి గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. 23 మందికి చెందిన 31 ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నట్లు ఏవో అరుణకుమారి ఈ సందర్భంగా తెలిపారు.

కార్యకర్తలకు న్యాయం చేస్తాం

(5వ పేజీ తరువాయి)

చేపట్టామని, ఇప్పుడు దేశవ్యాప్తంగా చేపట్టేందుకు కేంద్రం యోచిస్తోందన్నారు.

కార్యకర్తలను గుర్తించాలి: లక్ష్మారెడ్డి

కాంగ్రెస్ కోసం పనిచేసిన కార్యకర్తలను అధిష్ఠానం గుర్తించాలని మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేసిన ఎమ్మెల్యేలు ఉన్న ప్రాంతాల్లో కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమంపై విస్తృతంగా ప్రచారం చేస్తున్నామన్నారు.

కాంగ్రెస్‌కు యాదయ్య వ్యతిరేకం : భీంభరత్

చేవెళ్ల నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా కాంగ్రెస్ తరఫున పోటీచేసి ఓడిపోయిన భీం భరత్ సభలో ఆవేశంగా మాట్లాడారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తన కొడుకు, అనుచరులతో జనాలను సమీకరించాడని ఆరోపించాడు. నామినేటెడ్ పదవులు కూడా ఆయన వర్గానికే ఇప్పించుకున్నాడని ధ్వజమెత్తారు. సమావేశంలో పార్టీ క్రమశిక్షణ సంఘం నాయకుడు మధుయాష్కీగౌడ్, ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, ఆర్టీపీఆర్టీ రాష్ట్ర చైర్మన్ రాచమళ్ల సిద్ధేశ్వర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డం శేఖర్‌యాదవ్, మున్సిపల్ అధ్యక్షుడు సంజయ్‌యాదవ్, రాజీవ్‌సంఘటన్ అధ్యక్షుడు సిద్ధేశ్వర్, టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షుడు నరేందర్, వేణుగౌడ్ పాల్గొన్నారు.


సమావేశంలో నాయకులు, కార్యకర్తలు

గందరగోళంగా సమావేశం

కాంగ్రెస్ జిల్లా స్థాయి విస్తృత సమావేశం గందరగోళంగా మారింది. సమావేశంలో ఎవరు ఏం మాట్లాడుతున్నారో అర్థంకాని పరిస్థితులు నెలకొన్నాయి. వర్గ విబేధాలు భగ్గుమన్నాయి. చేవెళ్ల కంటెస్టెడ్ ఎమ్మెల్యే భీంభరత్ ప్రసంగిస్తున్న సమయంలో కాంగ్రెస్ కార్యకర్తంతా హర్షధ్వనాలు చేస్తుండగా కొందరు కార్యకర్తలు వారిని అడ్డుకోవడంతో సమావేశం గందరగోళంగా మారింది. వాగ్వాదాన్ని చిత్రీకరిస్తున్న మీడియాను అడ్డుకున్నారు. స్వయంగా వేదిక పైనుంచి కొందరు నాయకులు కిందికి వచ్చి మీడియాను పక్కకు తీసుకొని పోయి చిత్రీకరించొద్దని వేడుకున్నారు.

కులగణన ఆలోచన రాహుల్‌దే..

కడ్తాల్: దేశ వ్యాప్త కులగణన ఆలోచన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీదే అని సీడబ్ల్యూసీ సభ్యుడు చల్లా వంశీచందర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ఒత్తిడితోనే దేశ వ్యాప్త కులగణనపై కేంద్రం తీసుకున్న నిర్ణయం నేపథ్యంలో కడ్తాల మండల కేంద్రంలో గురువారం సంబురాలు నిర్వహించారు. ఆమనగల్లు బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బీచ్యనాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి వంశీచంద్‌రెడ్డి హాజరయ్యారు. పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శి బీక్యానాయక్‌తో కలిసి రాహుల్, రేవంత్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. రామచందర్‌నాయక్, రవి, జగన్, రామకృష్ణ, యాదయ్యగౌడ్, జవహర్‌లాల్‌నాయక్, రాజేందర్, బాల్‌రాజ్, రాజేశ్, హీరాసింగ్, మల్లేశ్ గౌడ్, లక్ష్మణ్‌నాయక్‌లున్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం


కందుకూరు : సమ్మేళనంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

కందుకూరు/కేశంపేట, మే 1(ఆంధ్రజ్యోతి): కందుకూరు ఉన్నత పాఠశాలలో 2004-2005 బ్యాచ్ టెన్త్ విద్యార్థులు గురువారం మండల కేంద్రంలోని ప్రకృతి రిసార్ట్స్‌లో పూర్వవిద్యార్థుల సమ్మేళనం జరుపుకున్నారు. వారికి విద్యాబ్యాసం చేసిన చంద్రమోహన్‌రెడ్డి, ఆనంద్‌కుమార్, అయూబ్, కార్లకర్, లక్ష్మారెడ్డి, కనక మహాలక్ష్మి, లక్ష్మి, బురాన్‌లను సన్మానించుకున్నారు. విద్యార్థులు తదితరులు న్నారు. ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద ఉన్నత పాఠశాలలో 2000-2001 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు సమ్మేళనం నిర్వహించారు. విద్యాబుద్ధులు నేర్పిన టీచర్లకు మెమొంటోలు ఇచ్చి సన్మానించారు.


షాద్‌నగర్ రూరల్ : సమ్మేళనంలో మొగిలిగిద్ద పాఠశాల పూర్వ విద్యార్థులు

క్రైం కార్నర్

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

కొత్తూర్, మే 1(ఆంధ్రజ్యోతి): కొత్తూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎస్‌బీ పల్లికి చెందిన అరుణమ్మ(39) అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు ఎస్సై మురళీగౌడ్ తెలిపారు. కాగా, ఆమెకు కొంతకాలంగా మానసికస్థితి సరిగా లేదని, కల్లు, మద్యం సేవించే అలవాటు ఉందని తెలిపారు. గురువారం ఉదయం గ్రామానికి చెందిన అర్జునయ్య పొలంలో నుదుటికి గాయంతో అరుణమ్మ పడి ఉండడాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అరుణమ్మ నుదుటికి తీవ్ర గాయం కావడంతో కోమాలోకి వెళ్లింది. ఈమేరకు ఉస్మానియాకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందింది. గుర్తు తెలియని వ్యక్తులు రాయితో నుదిటిపై కొట్టడంతో మృతిచెందినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. ఆమె బంధువు మానస ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

విద్యుదాఘాతంతో ఆవు మృత్యువాత

షాబాద్, మే 1(ఆంధ్రజ్యోతి): విద్యుత్‌షాక్‌తో పాడి ఆవు మృతి చెందిన సంఘటన షాబాద్ మండల పరిధిలోని మల్లారెడ్డిగూడ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. బాధిత రైత తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన మీసాల వెంకటయ్య తన పాడి ఆవుకు పొలం వద్ద పచ్చిమేతను మేపుతున్నాడు. ఈక్రమంలో ఆవు విద్యుత్ స్తంభానికి సపోర్టు ఇచ్చిన వైర్ వద్దకు వెళ్లింది. దాంతో విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. ఆవు మృతి చెందడంతో వెంకటయ్య బోరున విలపించాడు. సుమారు రూ.1.50 లక్షల విలువ చేసే ఆవు మృతి చెందిందని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరాడు.

ఆస్తి పన్ను సకాలంలో చెల్లించాలి

చేవెళ్ల, మే 1(ఆంధ్రజ్యోతి): ఆస్తిపన్ను సకాలంలో చెల్లించి ప్రభుత్వం ఇస్తున్న రాయితీని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని అన్ని గ్రామాల్లోని ప్రజలు ఇంటి పన్ను చెల్లించేందుకు ఈనెల 7వ తేదీ వరకు ప్రభుత్వం గడువు ఇచ్చిందన్నారు. 12 విలీన గ్రామాల ప్రజలు పన్ను చెల్లించేందుకుగాను 5శాతం రాయతీతో అవకాశం కల్పించిందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరం ఆస్తిపన్నును ప్రజలు నిర్ణీత గడువులోగా చెల్లించాలని సూచించారు.

'ఉపాధి' సాయమయ్యేనా?

(5వ పేజీ తరువాయి)

చేపట్టే పొలం పనుల ఖర్చును 75 శాతం రైతులు, 25 శాతం ప్రభుత్వం భరించేలా సాగు పనులను ఉపాధిహామీలో చేర్చాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానించి కేంద్ర ప్రభుత్వానికి పంపినా ఫలితం లేకుండాపోయింది.

జిల్లాలో 1.59 లక్షల జాబ్‌కార్డులు

జిల్లాలో ఎనిమిది నియోజకవర్గాలు ఉన్నాయి. ఇందులో మొత్తం 27 మండలాలు ఉండగా అందులో 21 గ్రామీణ మండలాలు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 1.59 లక్షల జాబ్‌కార్డులున్నాయి. 1.95 లక్షల మంది ఉపాధి పనులు చేస్తున్నారు. ఆక్టివ్ వర్కర్లు 1.47 లక్షలు, ఆక్టివ్ జాబ్‌కార్డులు 97వేలు ఉన్నాయి. జిల్లాలో 3.25 లక్షల మంది రైతులు ఐదు లక్షల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. ప్రధానంగా వరి, పత్తి, మొక్కజొన్న, శనగ, ఆముదం, పొద్దుతిరుగుడు, మినుములు, కుసుమ, గోధుమ, పెసర, వేరుశనగ, కంది, జొన్న, బొబ్బర, ఉలవ తదితర పంటలు సాగవుతాయి. ఎకరం వరి సాగుకు రైతుకు రూ.50వేల వరకు ఖర్చు వస్తుంది. పత్తి పంట సాగుకు ఎకరానికి రూ.1.50 లక్షల వరకు పెట్టుబడి అవుతుంది. సాగులో ఉపాధిహామీని అనుసంధానిస్తే పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయని రైతులు చెబుతున్నారు.

అనుసంధానిస్తే రైతులకు మేలే..

కూలీలకు డిమాండ్ పెరిగింది. రోజుకు రూ.500 నుంచి 600 ఇస్తేనే పనులకు వచ్చే పరిస్థితి. పాలమూరు కూలీలకు రోజుకు రూ.800, పురుషులకు మద్యం, మహిళలకు కల్లుకు అదనంగా ఇవ్వాల్సి వస్తుంది. అలా అయితేనే పనులకు వస్తున్నారు. పత్తితీత సమయంలో ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి కూలీలను ముందుగానే బుక్ చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. కూలీల కొరత కారణంగా కొంత మంది రైతులు చేన్లలోనే పత్తి వదిలేసిన సందర్భాలు ఉన్నాయి. కూలీలు దొరక్కపోవడంతో రవాణా చార్జీలు చెల్లించి దూర ప్రాంతాల నుంచి కూలీలను రప్పించుకుంటున్నారు. వ్యవసాయానికి ఉపాధి పథకాన్ని అనుసంధానం చేయాలని రైతులు తరచూ జరుగుతున్న ఉపాధి పనుల సామాజిక తనిఖీ సమావేశాల్లో కోరుతున్నారు. మండల, జిల్లా సర్వసభ్యసమావేశాల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు అధికారుల దృష్టికి తీసుకువస్తున్నారు. అయినా ఎలాంటి ఫలితం లేకుండా పోతోంది.

కూలీలకు పని కల్పిస్తున్నాం



జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై తుది నిర్ణయం తీసుకోవడంతో పాటు ఆదేశాలు ఇచ్చే అధికారం కేంద్రప్రభుత్వానిదే. ప్రతి గ్రామంలో కూలీలకు ఉపాధి హామీలో పని కల్పిస్తున్నాం. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానిస్తే రైతులకు మేలు జరుగుతుంది.

- శ్రీలత, డీఆర్‌డీవో పీడీ

ఆమనగల్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా గోవర్ధన్‌రెడ్డి


గోవర్ధన్ రెడ్డి, గంప శ్రీను, శ్రీనివాస్ రెడ్డి

ఆమనగల్లు, మే 1(ఆంధ్రజ్యోతి): ఆమనగల్లు లయన్స్‌క్లబ్ 40వ నూతన అధ్యక్షుడిగా కడ్తాల మండల కేంద్రానికి చెందిన ప్రగతి స్కూల్ వ్యవస్థాపకుడు కె. గోవర్ధన్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. లయన్స్‌భవన్‌లో గురువారం సభ్యులు సమావేశమై మాజీ గవర్నర్లు చెన్నకిషన్ రెడ్డి, నరేందర్‌రెడ్డి, జూలూరి రమేశ్ బాబు, రాంరెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ దామోదర్‌రెడ్డిల సమక్షంలో 2025-26 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గోవర్ధన్‌రెడ్డి, కార్యదర్శిగా కడ్తాలకు చెందిన గంప శ్రీను, కోశాధికారిగా శ్రీనివాస్‌రెడ్డి, పీఆర్‌వోగా ఎంఏ పాషా, ఉపాధ్యక్షులుగా ఎంగళి బాలకృష్ణ, వెంకట్ రెడ్డి, రామ్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా కొరివి వెంకటయ్య, టేమర్‌గా చేగూరి వెంకటేశ్, టెల్‌ట్విస్టర్‌గా మోహన్‌రెడ్డిలు ఎన్నికయ్యారు. జూన్‌లో నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేస్తుందని పీఆర్‌వో పాషా తెలిపారు. క్లబ్ నూతన అధ్యక్షుడిగా తనను ఎన్నుకున్న క్లబ్ సభ్యులకు గోవర్ధన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. క్లబ్ సభ్యుల సహకారంతో లయన్స్ క్లబ్ సేవలను కల్వకుర్తి నియోజకవర్గంలో మరింతగా విస్తరిస్తామని చెప్పారు. ఎన్నిక కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు. అదేవిదంగా లియోక్లబ్ చైర్మన్‌గా ఎమ్. అంజయ్య ఎన్నికయ్యారు.